# Press News of Rashtriya Kisan Diwas 2023 celebration in the different centres of SLUSI

## Hyderabad Centre

నవతెలంగాణ

# ప్రపంచ మానవాళికి జీవనాధారం రైతు

- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజా
- అమ్మపల్లి శివారులో ప్రపంచ రైతు దినోత్సవ వేడుకలు
- రైతులను సన్మానించిన భూ వ్యవసాయ శాస్త్రవేత్తలు

**నవతెలంగాణ-శంషాబాద్**

ప్రపంచ మానవాళికి ఆహారాన్ని అందించి ఆదుకుంటున్న ఘనత రైతులకు మాత్రమే దక్కుతుందని రాజేంద్రనగర్ భారతీయ నేల, భూ ఉపయోగ అధ్యయన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ డి.రాజా అన్నారు. శనివారం శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి శివారులోని పయల మల్లేష్, లింగం రామారావు వ్యవసాయ భూమిలో ప్రపంచ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచానికి రైతే వెన్నెముక అని భావించి రైతులను గౌరవించాలన్న ఉద్దేశంతో శాస్త్రవేత్తలు కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులను శాలువాలతో సన్మానించి ప్రపంచ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ఆహారాన్ని ఉత్పత్తి చేసి మానవ మనుగడకు ప్రధాన కారకులుగా రైతులు ఉన్నారని తెలిపారు. రాత్రనకా పగలనకా ఎండనకా వాననకా అన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తూ ప్రజలకు అందిస్తున్నా రని అభినందించారు. అలాంటి రైతును గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. భూమిలో ఉండే మృతిక సారవంతమైన నేలల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. సాధ్యమైనంత మేరకు పంటలకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. దానికి బదులుగా సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట వాడకం వాడే విధానం గురించి రైతులకు తెలిపారు. క్రమం తప్పకుండా భూసార పరీక్షలు చేయించి ఏ నెలలో ఏ పంటలు ఎక్కువగా పండే అవకాశం ఉందో ఆ రకమైన పం టలు పండించాలన్నారు. సారవంతమైన నేల కోతకు గురికాకుండా (క్రమక్షేయం) రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు శ్రమను గుర్తించి ప్రపంచ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. బాగా కష్టపడి పంటలు పండిస్తున్న రైతులందరినీ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వై.సురేష్ కరంవీర్ డాక్టర్ అమ్ములు సండే, జయ తంగడే, నాగేంద్ర, కావ్య, చేతన, అమ్మపల్లి శివారు రైతులు పాల్గొన్నారు.





Date: 24/12/2023, Edition: RANGAREDDY, Page: 1
Source : https://epaper.navatelangana.com/

నమస్తే తెలంగాణ



నర్కూడలో రైతు దినోత్సవాల్లో పాల్గొన్న శాస్త్రవేతలు, రైతులు

## ఘనంగా రైతు దినోత్సవాలు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23: శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని రైతులు మల్లేశ్, లింగంరామారావు వ్యవసాయ భూముల్లో శనివారం భారతీయనేల, భూ ఉపయోగ ఆధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ రైతుల దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వై.సురేశ్‌కుమార్, డి.రాజాలు మాట్లాడుతూ.. రైతులు దేశానికి వెన్నెముఖ వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పంటలకు రసాయన ఎరువులు వాడితే వచ్చే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేతలు అముల్, నాగేంద్ర, కావ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

24/12/2023 | Hyderabad | Page : 10
Source : https://epaper.ntnews.com/

Noida Centre

# भारतीय मृदा एवं भू-उपयोग सर्वेक्षण विभाग के तत्वाधान में राष्ट्रीय किसान दिवस आयोजित



**जे टी न्यूज, दिल्ली:** कृषि एव किसान कल्याण मंत्रालय, भारत सरकार के तत्वाधान में राष्ट्रीय किसान दिवस-2023 का आयोजन महान किसान नेता स्व चौधरी चरण सिंह की स्मृति में राष्ट्रीय किसान दिवस हर वर्ष 23 दिसम्बर को मनाया जाता है और इस दिन किसानों को उनके देश की तरक्की में योगदान में निरंतर प्रयास के लिए सम्मानित किया जाता है। इसी उपलक्ष्य में कृषि एव किसान कल्याण मंत्रालय, भारत सरकार के भारतीय मृदा एवं भू-उपयोग सर्वेक्षण (एस.एल.यू.एस.आई.) विभाग के मुख्यालय और नोएडा ने इस दिवस को बहुत जोर शोर से मनाने का प्रबंध किसानों के ही नोएडा के शहादरा गांव में किया। कार्यक्रम की शुरूवात स्वच्छता की शपथ लेकर की गई जिसे विभाग के नोएडा केंद्र के प्रमुख डा अशोक कुमार यादव ने वहा उपस्थित सभी किसानों और अधिकारियों को दिलाई। तत्पश्चात मंचासिन अग्रणी किसानों को कार्यक्रम के मुख्य अतिथि व विभाग के प्रमुख श्री मिलिंद वडोड़कर जी ने तथा अन्य अधिकारियों ने भी शॉल और पुष्प गुच्छ से स्वागत व सम्मान किया। सभी किसानों ने एक साथ मिलकर विभाग के मुखिया श्री मिलिंद वडोदकर का पुष्प गुच्छ और शॉल से सम्मान किया। किसानों ने अपनी बात और समस्याओं को बड़ी विनम्रता से अधिकारियों को सरकार तक पहुंचाने की गुजारिश की। एस.एल.यू एस. आई. विभाग के मुख्य मृदा सर्वेक्षण अधिकारी महोदय ने कृषि मंत्रालय द्वारा चलाई जा रही सभी योजनाओं का लाभ उठाने के लिए किसानों से आग्रह किया तथा अपने विभाग द्वारा किसानों के हित में किए जा रहे प्रयासों जैसे मृदा सर्वेक्षण, मृदा परीक्षण, मृदा स्वास्थ्य कार्ड और मृदा स्वास्थ्य की महत्ता पर प्रकाश डाला।

मृदा नमूनों को लेकर उनकी जांच कराने का आग्रह किया तथा साथ ही मृदा का स्वास्थ्य बनाये रखने के लिए जैविक खाद की महत्ता एवं उपयोगिता पर प्रकाश डाला।